ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 29-09-2025 పేజీలు : 10



## యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయి

- విద్యారంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ
- సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం ప్రహారీ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని,విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం జిల్లా ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న సాయిబాబా టెంపుల్ రోడ్ వద్ద సమ్మక్కసారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వ విద్యాలయం కోసం 24 కోట్ల నిధులతో 8.4 కిలోమీటర్ల సమ్మేళనం గోడ నిర్మాణ పనులను మంత్రి సీతక్క, మహబూబాబాద్,ఆదిలాబాద్ ఎంపీలు పోరిక బలరాం నాయక్,జి నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వైఎల్. శ్రీనివాస్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సమ్మక్క - సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవ లభిస్తుందని,గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఇది బలమైన వేదిక అవుతుందన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ గిరిజన సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులను సమకూర్చుతామని పేర్కొన్నారు.

మిగతా 9లో...






## పత్తి కొనుగోళ్లకు సమాయత్తం..

వరంగల్, సెప్టెంబరు 28: వానాకాలం సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోళ్లకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. సీసీఐ ద్వారా జిల్లాలో ఈ సీజన్‌లో మొత్తం 11 సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. నవంబరులో పత్తి పంట ఏరే సమయం కావడంతో అదే నెల మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వానాకాలం పత్తి సీజన్‌కు సంబంధించి 1,61,193 ఎకరాల్లో రైతులు పత్తిపంట సాగు చేశారు. ఎకరాకు సగటున ఎనిమిది క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుందని అంచనా వేస్తుండగా, మొత్తంగా 13,33,811.2 క్వింటాళ్ల పత్తి రైతుల చేతికి వస్తుందని భావిస్తున్నారు. వ్యవసాయ రంగంలో పంట సాగు విస్తీర్ణం కోసం రైతులు అధిక ఖర్చులు భరించాల్సి వస్తోంది. భూమి దున్నింది మొదలు పత్తి పంట చేతికి వచ్చే దాకా ఎకరాకు సగటున 40వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు కనీసం ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చినా అన్ని ఖర్చులు పోను 20వేల రూపాయల చొప్పున మిగిలుతుందని చెబుతున్నారు. అయితే ఈయేడు అతివృష్టితోపాటు యూరియా సకాలంలో అందక దిగుబడిపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరపిలేకుండా భారీవర్షాలు కురి యడంతో మొలక దశలోనే పత్తి పంటకు తీరని నష్టం వాటిల్లినట్లు చెబు తున్నారు. పంటకు సకాలంలో యూరియా సకాలంలో చల్లకపోవడం తో చెట్టు పెరుగుదలపై ప్రభావం చూపిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ సంవత్సరం ఎకరాకు గరిష్టంగా నాలుగు క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చే పరిస్థితిలేదని, సాగు ఖర్చులుకూడా గిట్టుబాటు కావని చెబుతున్నారు.



## రెండేళ్లలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి పనులు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

హన్మకొండ 28 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):

ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నాం.అత్యవసరమైన ప్రతి పనిని పూర్తి చేస్తున్నాం.ప్రతి కాలనీ/ బస్తీ ల అభివృద్ధే మా ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయం...

మిగతా 7లో...

# పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన యం. సాంబరెడ్డి, పి. జైపాల్, పోతు లక్ష్మారెడ్డి, డి. వెంకటేశ్వర్లు, యం. సాంబయ్య, కె. వెంకన్న, డి. సమ్మిరెడ్డి, యం. లక్ష్మీ నారాయణ, పి. శ్రీనివాస్ రాజు, ఎస్. సదయ్య లు ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించి, శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ.



చెన్నారావుపేట సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి): చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కామగోని సూరయ్య ఇటీవల మరణించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కామగోని సూరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్,మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నర్సంపేట మండల అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ చింతల సాంబరెడ్డి బైరి మురళి మాధవరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,ముత్యాల శ్రీనివాస్,వెనకతల ఇంద్రయ్య,గొట్టే ఐలయ్య,గొట్టే శివకుమార్,నరిగే శ్రీనివాస్,ముత్యాల సాంబయ్య,మైదం సతీష్,తప్పేట అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి):పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు, పశువుల సంత వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.



# ఎం సిపిఐ యూ సీనియర్ నాయకులు పానుగోటి చంద్రమౌళి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆయన భౌతికానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు



చెన్నారావుపేట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి): చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామానికి చెందిన కామ్రేడ్ పానుగోటి చంద్రమౌళి (86) మృతికి యంసిపిఐ (యు) తరపున జోహార్లు అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుత కామ్రేడ్ చంద్రమౌళి కమ్యూనిస్టు పార్టీ కి ఆకర్షితులు అయినప్పటి నుంచి మరణించే వరకు పార్టీ అంటే ఎంతో అభిమానం ఆప్యాయత తో పని చేసిన కామ్రేడ్. కామ్రేడ్ ఓంకార్, కామ్రేడ్ సోమ రాజన్న గార్లతో కలిసి పాపయ్య పేట తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి అహోరాత్రులు కృషి చేశారు. పార్టీ అభివృద్ధి ని ఓర్వలేని పెత్తందారులు, అరాచక శక్తులు పార్టీ క్యాడర్ పై నిర్బంధాలు చేసినపుడు మొక్క ఓని ధైర్యం తో కార్యకర్తలకు అండగా నిలిచిన కామ్రేడ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల్లో ముందు ఉండి కార్మికులకు అండదండగా నిలిచి పోరాట ఫలాలు సాధించిన చరిత్ర కామ్రేడ్ చంద్రమౌళి ది. ఇది సహించలేని నాటి పెత్తందారులు ప్రజా వ్యతిరేక శక్తులు నాటి పీపుల్స్ వార్ దళాన్ని తీసుకుని వచ్చి కామ్రేడ్ చంద్రమౌళి ని చంపటానికి దాడి చేయించారు. ఈ దాడి లో కామ్రేడ్ చంద్రమౌళి చని పోయారు అని గుండాలు విడిచి వెళ్ళారు కానీ కార్యకర్తల సహ కారంతో సరి అయిన సమయంలో కామ్రేడ్ ఓంకార్ సహకారంతో వైద్యం చేయించటం వలన తీవ్రమైన గాయాలతో బతికి బయటపడ్డారు. అయిన కామ్రేడ్ చంద్రమౌళి ని పాపయ్య పేట కు వస్తె చంపి తీరుతాం అని కరపత్రాలు పోస్టర్లు వేయడం తో కామ్రేడ్ చంద్రమౌళి వరంగల్, నర్సంపేట పార్టీ ఆఫీసులో నే కాలం వెళ్ళదీయాల్సిన పరిస్థితి వచ్చింది. వృద్ధాప్యంలో ఆ దెబ్బలు కామ్రేడ్ చంద్రమౌళి ని తీవ్రంగా బాదించిన పరిస్థితి ఏర్పడింది. కామ్రేడ్ చంద్రమౌళి పాపయ్య పేటలో గ్రామ సర్పంచ్ లను గెలిపించటంలో కానీ కామ్రేడ్ ఓంకార్ ఐదు సార్లు అసెంబ్లీ కి ఎన్నికైన ఫలితాల్లో కానీ,చెన్నారావుపేట సొసైటీ జిల్లాలో అభివృద్ధి చెందిన తీరు కు ప్రముఖ న్యాయవాది అర్శన పెల్లి వెంకటేశ్వరరావు గెలుపొందటంలో కానీ, వారి సోదరుడు రాజేశ్వర్ రావు తొలి చెన్నారావుపేట మండల అధ్యక్షుడిగా గెలుపొందటంలో కానీ విశేషమైన పాత్ర కామ్రేడ్ చంద్రమౌళి గారిది. కామ్రేడ్ చంద్రమౌళి ఉప్పరి పెద్ద గంగులు, తాళ్ళ శ్రీ రాములు, భూర్గం రాంచందర్ గౌడ్ ఇతర కామ్రేడ్లు తో కలిసి పాపయ్య పేట చుట్టూ పక్కల పార్టీ నిర్మాణం అభివృద్ధికి అంకిత భావంతో నిలిచిన కామ్రేడ్.పార్టీ కి తమ తమ అవకాశ వాదంతో స్వార్థం తో రాజీనామా చేసి బూర్జువా పార్టీల్లో చేసినప్పటికీ, పార్టీ ని విడువకుండా కష్టకాలంలో గట్టిగా నిలబడి సభలు సమావేశాల్లో పాల్గొంటూ తన పద్యాలు, కవిత్వంతో కార్యకర్తలను ఉత్తేజితులను చేసిన కామ్రేడ్ చంద్రమౌళి మరణించటం పట్ల పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ , ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, ను డెమోక్రసీ రైతు కూలీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి ప్రతాప్ , రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు , నాగెల్లి కొమురయ్య, డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ , సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్, సీనియర్ నాయకులు బిల్ల భూపాల్ రెడ్డి , మొర్రిశ్రీను, గోరేమియా , జయంతారావ్ ఎల్ల గౌడు ,

# దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి: వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, ఎమ్మెల్యే స్థానిక భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం వారు రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు కూడా హాజరయ్యారు. అక్కడ గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధైర్యం పెరుగుతాయి. ఇటువంటి పండుగలు గ్రామాల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు చిన్నారులకు మన సంప్రదాయాలను పరిచయం చేస్తాయి. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని పేర్కొన్నారు. అలాగే, ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించి క్షేమం, ఆనందం పొందాలని సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో అభయ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్ ,పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,ముద్ర బోయిన వెంకన్న, కాశీనాథం, కొండూరు కార్యకర్తలు వివిధ గ్రామల మండలనాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలకు జీ.పీ లకు నిధులు కేటాయించని రాష్ట్రప్రభుత్వం

**మహిళలు పాడే బతుకమ్మ పాటల్లో ప్రభుత్వ వైఫల్యాలే వినిపిస్తున్నాయి**



**నర్సంపేట/ప్రజాజ్యోతిః**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి, మాకు విద్య వైద్యం ఉచితంగా అందించాలి, మద్యపానాన్ని నిషేధించాలి, మాకు రిజర్వేషన్లు, భద్రత,ఉపాధి,గౌరవం కావాలి. రైతులకు నేరుగా యూరియాను అందించాలని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్ కాలనీలో బహుజనుల బతకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా పాల్గొంటున్న వేళలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు మాత్రం ప్రజల జీవితాలకు చేదు అనుభవాలను మిగులుస్తున్నాయని మహిళలు " బతుకమ్మ నీ పూలలో రంగుల్లాగా మాకు సంతోషాలు రావాలి. కానీ ప్రభుత్వ వైఫల్యాల వల్ల మా జీవితాలు కన్నీటి చరిత్రలు అయిపోయాయని", మహిళలందరూ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇస్తామన్న చీరలు సకాలంలో అందించకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పండుగ అయినా బతుకమ్మను రాజకీయ ప్రదర్శనకు వేదికగా మార్చడం కాకుండా, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాల వల్ల రైతులు నష్టపోయిన పంటకు పంట నష్టం పరిహారం అందించాలని, యూరియా కొరతను నివారించాలని, మహిళా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను తక్షణమే పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పుట్టపాక సునీత, గడ్డం స్వరూప, బెజ్జంకి అచల, ఈర్ల అనుష, మోటం సుహాసిని, మేడిద ప్రమీల, పిట్టల అనిత, గడ్డం నిర్మల, పుట్టపాక రవళి, లక్ష్మి, పుష్ప, జ్యోతి, సుశీల, ఐలమ్మ,రామక్క, రజిత తదితరులు పాల్గొన్నారు.

## భవాని దేవి అవతారంలో అమ్మవారు





**పరకాల, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)ః**

పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7 వ రోజు శ్రీ భవాని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద వితరణ దాత బండి సౌజన్య రాజు(శివ వైన్స్) సహకారంతో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు, శ్రీకాంత్, నిఖిల్, సాయి, రాకేష్, రాజేంద్రప్రసాద్, సత్యం, వర ప్రసాద్, భరత్, చరణ్, శివ, రజనీకాంత్, అశోక్, మనోహర్ తదితరులు పాల్గోన్నారు.

## దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**అంగరంగ వైభవంగా6 రోజు శ్రీ మహాచండి దేవి అలంకరణలో**



**నర్సంపేట/ప్రజాజ్యోతిః**

నర్సంపేట 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ, దుర్గామాత తల్లి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండేవిధంగా తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరిగింది. 6 రోజు శ్రీ మహాచండి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మహెూత్సవాల్లో వార్డులోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందినారు.

## మాకినేని వీరయ్య దశదినకర్మ లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామం గుంటూరు పల్లి లో ఆదివారంబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జనగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడు, మండల పార్టీ నాయకులు పూసమధు, మాజీ సర్పంచులు గారే నరసయ్య, చిన్నాల రాజబాబు పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం



**నర్సంపేట/ప్రజాజ్యోతిః** నర్సంపేట పట్టణంలో మన్ కీ బాత్ కన్వీనర్ కాసుల నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో 126 ఎపిసోడ్ మన్ కీ బాత్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు, ఈ రోజు దేశ ప్రజలతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా ఆత్మీయంగా సంభాషించారనీ. ఈ సందర్భంగా ఆయన దేశ అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత పాత్ర, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, మహిళా సాధికారత వంటి పలు కీలక అంశాలపై తన ఆలోచనలు పంచుకున్నారు. ప్రధాని సాధారణ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకుంటూ, స్ఫూర్తిదాయక కథనాలను పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మన్ కీ బాత్" ద్వారా ప్రధాని దేశ యువతకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు, వ్యాపారవేత్తలకు, కార్మికులకు ప్రోత్సాహం అందజేస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజలలో దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యతా స్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలుస్తోందనీ. కార్యక్రమ అనంతరం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వరంగల్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ యువ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షుడు ఠాకూర్ విజయ్ సింగ్, యువ మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాస్, చిలువేరి అన్వేష్, కార్యదర్శి అశోక్, శోభన్, రఘు, గట్ల సాయి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య తండాలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు



**రాయపర్తి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో దసరా మరియు దీపావళి పండుగ ల సందర్భంగ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ మరియు బ్రేవ్ హార్టెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణా స్థాయి కబడ్డీ పోటీలు సెప్టెంబర్ 29,30, మరియు అక్టోబర్ 01 తేదిలలో నిర్వహించబడును అని క్రీడా పోటీలు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు ఎస్సార్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్ తెలిపారు. ఆది వారం ఆయన విలేకరులసమావేశం లో మాట్లాడుతూ విజేతలకు బహుమతులు %×ర్% ప్రైజ్ 15,000, 2%అ఑% ప్రైజ్ 10,000, 3%తీ఑% ప్రైజ్ 7,000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. క్రీడల అన్ని గ్రామాల యువకులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు.

# అయ్యో పాపం..భారీ వర్షాలకు కళ్ళ ముందే కూలిన ఇల్లు

**-అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలి**

**-బాధిత కుటుంబం జాటోత్ బూలి భర్త శంకర్ నాయక్ కుటుంబం వేడుకోలు**

**సంగెం,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా సంగెం మండలం నర్సనగర్(జాటోత్ తండా)గ్రామానికి చెందిన నిరుపేద జాటోత్ బూలి భర్త శంకర్ నాయక్ కుటుంబం పై ఆదివారం రోజున కురిసిన భారీ వర్షం తీవ్ర ప్రభావం చూపింది.పాత ఇల్లు కావడంతో వర్షం ధాటికి పూర్తిగా కూలిపోయింది.ఈ ఘటనతో ఆ కుటుంబం నిరాశ్రయులై కన్నీటి పర్యంతమైంది.శంకర్ నాయక్ కుటుంబం తినడానికి తిండి,ఉండటానికి నీడ లేకపోవడంతో చేసేదేమీ లేక ప్రభుత్వంసహాయంచేయాలనికోరుతున్నాడు.అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని,కనీసం ఒక ఇల్లు అయినా నిర్మించి ఇవ్వాలని వేడుకుంటున్నాడు.ఈ




దుర్ఘటన తర్వాత ఆ కుటుంబం భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో రజకులకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇవ్వాలి

**-తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం**

**సంగెం,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి):**
స్థానిక సంస్థల్లో రజకులకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యమిస్తూ అధిక స్థానాలు కేటాయించాలన్నారు ఇప్పటివరకు రజకులు అనేక రంగాల్లో వెనుకబాటులో ఉన్నారని,తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం అన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అన్ని




రాజకీయ పార్టీలు రజకులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.రజకులు సైతం ఈ అవకాశాన్నిఅందిపుచ్చుకోవాలని రాజకీయాల్లో ముందుఅడుగు వేయాలని అన్నారు.ముఖ్యంగా యువత చదువుకున్న వారు రాజకీయాల్లో రావాలని యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడు గ్రామస్థాయిలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

# అమ్మవారి రథోత్సవం మహోత్సాహం

**అమ్మవారిని దర్శించిన భువనగిరి జిల్లా కలెక్టర్హనుమంతరావు**

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హన్మకొండ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రధాన అర్చకులు ప్రత్యేక ఆంగీకార ప్రార్థనలు చేసి అమ్మవారిని భవానీమాతగా అలంకరించారు.అర్చకులు మాట్లాడుతూ %-% "ఎక్కడైతే భోగముంటుందో అక్కడ మోక్షం ఉండదు. ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ భోగం ఉండదు. కానీ అమ్మవారి భక్తులకు మాత్రం భోగమూ, మోక్షమూ రెండూ కలుగుతాయి. శాస్త్రోక్తంగా భవానీ రూపంలో ఆరాధించడం వల్ల సమస్త భోగాలూ సిద్ధిస్తాయి" అని తెలిపారు.రథోత్సవం మహోత్సాహం అను సుక్తితో సాయంత్రం వైభవంగా రథోత్సవం నిర్వహించారు. జీవన రథాన్ని సజావుగా నడిపే సంకేతంగా అమ్మవారి రథాన్ని లాగితే జీవితంలో సాఫల్యం కలుగుతుందని నమ్మకం. అందుకే వేలాది మంది భక్తులు పోటీ పడుతూ అమ్మవారి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.అర్చకులు వివరణ రేపు అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు భక్తులకు ఆధ్యాత్మిక వివరణ ఇచ్చారు."నవరాత్రుల్లో మూలా నక్షత్రం రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయకూడదు. ఆ రోజు సరస్వతీదేవిని పూజించడం ద్వారా ఆమె అనుగ్రహం పొందాలి. పిల్లలకు అక్షరారంభం కోసం మాఘ శుద్ధ పంచమి %-% శ్రీపంచమి అత్యుత్తమమైన రోజు" అని ఆయన వివరించారు.ఆదివారం ఉభయదాతలుగా జోషుల కామేశ్వర శర్మ %-% కిరణ్ మని దంపతులు, బాకరాజు చంద్రశేఖర రావు %-% రాజశ్రీ దంపతులు వ్యవహరించారు. వారికి ఆలయ ఈ.ఓ రామల సునీత వస్త్రములు, ప్రసాదములు బహుకరించారు.అమ్మవారి దర్శనార్థం వచ్చిన ప్రముఖులలో భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ దంపతులు ముఖ్యులు. వీరిని ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, మోత్కూరి మయూరి, ఈవో రామల సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.పూజానంతరం స్నపన మండపంలో ప్రముఖులకు మహాదాశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదములు అందజేశారు.

# రుద్రేశ్వరీదేవికి ఐరావత వాహన సేవ

**వాహన సేవలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హన్మకొండ 28 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**
చారిత్రాత్మక వేయి స్తంభాల రుద్రేశ్వర ఆలయంలో రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఏడవ రోజు ఆదివారం ప్రాతఃకాలం నిత్యానిక కార్యక్రమాలు శాస్త్ర విధానంతో ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకము నారికేలాభిషేకం సుగంధ ద్రవ్య పరిమళ అభిషేక పూజలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని కాత్యాయని దేవిగా అలంకరించి షోడశోపచార పూజలు చేసి చిత్రాన్న నైవేద్యం సమర్పించి నీరాజనం మంత్ర పుష్పం నిర్వహించి రుద్రేశ్వర దేవిని ఐరావతం వాహనంపై వాహన సేవ నిర్వహించడం జరిగింది. ఈ వాహన సేవలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి శ్రీకర్ కిషోర్, రవీందర్ రెడ్డి మహిళలు భక్తులు అందరూ ఢంకా నాదాలతో డమరుక వాయిద్యాలతో వాహన సేవ నిర్వహించారు. అనంతరం యాగశాలలో రాజేందర్ రెడ్డి దంపతులు సందీప్ శర్మ, విజయకుమార్ చార్యులు గణపతి నవగ్రహ హెూమం దేవీ సప్తర్షత సూక్తంతో 18 అధ్యా యాలతో వివిధ రకాల పుష్పా. ఫలాలతో మహాచండి హెూమం నిర్వహించారు ఎమ్మెల్యే రాజేందర్రెడ్డి సిఎంఆర్ షాపింగ్ మాల్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించి సాయంకాల సమయంలో సుధాకర్ రావు శిష్య బృందం వారిచే కూచిపూడి నృత్యాలు నిర్వహించనైనది. విజయవాడకు చెందిన కనకదుర్గాదేవి భక్తులు ఈ సందర్భంగా అనంత తేజో వ్యాపకమైన ఆదిపరాశక్తి అనేక రూపాలలో అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తారని తెలియచేశారు. వైదిక కార్యక్రమము గంగు ఉపేందర్ శర్మ నిర్వహించగా ఆలయ ఈవో డి అనిల్ కుమార్ పర్యవేక్షించారు.

# మాజీ ఎమ్మెల్యే ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28:**
భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే.కాగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన కమిటీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# కొండూరులో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఆదివారం స్థానిక ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు గ్రామంలోని రెండు కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూజాది కాల అనంతరం ఆయన మాట్లాడుతూ భగవంతుని దయవల్ల గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, దుర్గమ్మ భక్తులు గ్రామస్తులు



కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మండలంలో..''మూగబోయిన వీధి దీపాలు''

**సంగెం,సెప్టెంబర్28(ప్రజాజ్యోతి):** రాత్రి ఎనిమిది గంటలైందే..సంగెం మండలంలోని ఒక గ్రామం వీధుల్లో చీకటి కమ్మేసింది.ప్రతి పోల్‌కి ఒక దీపం ఉన్నా అవి వెలగకపోవడంతో గ్రామస్తులు మొబైల్ ఫోన్ ఫ్లాష్ లైట్ ఆధారంగా ఇంటికి చేరుకుంటున్నారు.ఒకవైపు బతుకమ్మ పండుగ సన్నాహాలు జరుగుతుంటే,మరోవైపు గ్రామం మొత్తం అంధకారంలో మగ్గిపోవడం గ్రామస్తుల ఆవేదనను మరింత పెంచుతోంది.**ప్రజల కష్టాలు:**మేము రాత్రి బయటకు వెళ్లడమే భయం.వీధి దీపాలు పనిచేయకపోవడంతో పాములు,కుక్కలు కనబడవు.పిల్లలు పాఠశాల నుంచి వస్తే వాళ్లను తీసుకురావడం కష్టం అవుతోంది.**మరోవైపు యువకుడు రాజేందర్ మాట్లాడుతూ:**ఇంటి పన్నులో లైటింగ్ పన్ను కట్టుతున్నాం.కానీ లైట్లు మాత్రం వెలగడం లేదు.ఏజెన్సీలు చూసుకోవట్లేదు.సర్పంచ్‌కి బాధ్యత ఇస్తే వెంటనే సరి చేస్తారు.'' అని చెబుతున్నాడు.**ఏజెన్సీల నిర్లక్ష్యం:**ఎంపీ కోటా కింద



అమర్చిన వీధి దీపాలను ఐదేళ్లపాటు నిర్వహించడానికి ఏజెన్సీలకు అప్పగించారు.కానీ ఎక్కడా సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో లైట్లు మూగబోయాయి. **ముఖ్యమంత్రి ఆదేశాలు:**ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సమీక్ష నిర్వహించి,వీధి దీపాల ఏర్పాటు,నిర్వహణ పూర్తి బాధ్యత సర్పంచులకే అప్పగించాలని స్పష్టం చేశారు.దీంతో ప్రజల్లో ఒక ఆశ జాగృతమైంది.**ప్రజల డిమాండ్:**సంగెం మండల ప్రజలు ఏకగ్రీవంగా చెబుతున్నారు:వీధి దీపాల బాధ్యత సర్పంచ్ చేతుల్లోకి వస్తే సమస్యలకు త్వరగాపరిష్కారం లభిస్తుంది.పండుగ రోజుల్లో గ్రామాలు వెలుగులతో మెరవాలంటే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.ఏది ఏమైన సంగెం మండలంలోని గ్రామాలు నిజంగా వెలుగుల పండుగల కోసం ఎదురు చూస్తున్నాయి.అయితే మూగబోయిన వీధి దీపాలు మళ్లీ వెలిగే వరకు ప్రజల జీవితం అంధకారంతోనే సాగుతోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమల కోసం కృషిచేస్తోంది

**- నూతన సబ్ స్టేషన్ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం జమాలపురం గ్రామంలో 33%ఎల% సబ్ స్టేషన్కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రజల సంక్షేమల కోసం ఎన్నో పథకాలను అమలులోకి తీసుకువచ్చి ఆచరణ చేస్తున్నామని.. రైతుల ఇబ్బందులను గమనించి 24 గంటల కరెంట్ అందిస్తూ అందులోని లోటుపాట్లను గుర్తించి ప్రస్తుతం ఉన్న సబ్ స్టేషన్లపై భారం పడకుండా ప్రత్యేక చొరవతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో ప్రొసిడింగ్‌లు తీసుకు రావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక అసత్యపు ప్రచారాలు చేస్తుందని అన్నారు. కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర సంపాదన లక్షల కోట్లు దోచుకుని రైతులకు తెలంగాణ ప్రజలకు పంగనామం పెట్టి ఇప్పుడు ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడిగా తెలంగాణ భవిష్యత్తును ఆలోచించి ఎన్నో నూతన సంస్కరణలు చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో కొంతమేర గందరగోళం జరగడం అనుకున్న విధంగా రిజర్వేషన్లు స్థానికంగా రాకపోవడం బాధాకరమని ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్లి ఏమైనా పరిష్కారం దొరుకుతుందో న్యాయం జరుగుతుందో అని చూస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ వీడియో ఆపరేషన్ ఇంచార్జ్‌డిఈఆపరేషన్ ఆనంద్, స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామి, ఈఈ వెంకటరమ్ నాయక్,ఏడిఈ తిరుపతి, డిఈ ఈ కన్స్ట్రక్షన్ హరిజ్య నాయక్, ఏడి కన్స్ట్రక్షన్ రాజు, ఏనుగల్లు ఏఈ శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, అత్తి కుమారస్వామి, కనకరాజు, పాల్గొన్నారు.

# రాంపెల్లి లింగమూర్తికి రాష్ట్రస్థాయి అవార్డు



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** పద్మశాలి అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వరంగల్ జాతీయ స్థాయిలో పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడిన ప్రముఖులకు అవార్డు ప్రకటించింది. అందులో స్పెషల్ కేటగిరీలో అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తికి స్పెషల్ కేటగిరీలో పురస్కారం వరించింది. ఈ మేరకు హనుమకొండ జిల్లా పరిషత్ హాల్లో ఆదివారం పద్మశాలి మెరిట్ విద్యార్థులు, ప్రముఖులు, రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పద్మశాలి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. డబ్ల్యూహెచ్ఎంసి మేయర్ గుండు సుధారాణి, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందకట్ల స్వామి చేతుల మీదుగా లింగమూర్తి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ కేటగిరీలో పురస్కారం రావడంపై ప్రతిభా పురస్కార్ కన్వీనర్, రూప రాష్ట్ర పోపావి అధికార ప్రతినిధి, అసోసియేషన్ అధ్యక్షుడు మాచేటి సంతోష్ కుమార్, తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, పోప రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, నాలో మరింత బాధ్యతను పెంచిందని లింగమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్, జెడ్పి మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, డి.ఎస్.పి (ఇంటలిజెన్స్) ఆడెపు సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుసుమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోపా పద్మశాలి ప్రతిభా పురస్కార్

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా పోపా (పద్మశాలి ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో పద్మశాలిలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ప్రతిభ పురస్కార్ అవార్డ్స్ కార్యక్రమంను హన్మకొండ జిల్లాపరిషత్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా, పద్మశాలి జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పార్చుకుని కృషి పట్టుదలతో, ఎదగాలని సూచించారు. గ్రూప్స్, సివిల్స్ లో మనవాళ్ళు ఇప్పుడెప్పుడే రానిస్తున్నారని, రాజకీయాలలో కూడా ముందుకు రావాలని పిలుపినిచ్చారు. మరొక ముఖ్య అతిధి రాష్ట్ర పోపా అధ్యక్షులు, న్యాయవాది శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టం తో కష్టపడి చదివితే సాదించాలేనిది ఉండదని, నిరుపేద విద్యార్థులకు మనవంతు చేయూతనివ్వాలని, అన్నారు. జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రతిభ ను గుర్తించి ప్రోత్సహించడమే పోపా లక్ష్యం అని అన్నారు. డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ, పద్మశాలి ప్రతిభ గల విద్యార్థులకు తమవంతు సహాయ సహకారం ఉంటుందని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ, పిల్లలు తల్లిదండ్రుల మాటలు విని మంచి చదువులు చదువుకోవాలని, తల్లిదండ్రులు చేసిన వివాహాలను మాత్రమే చేసుకుని ఆదర్శ%శీ%గా, జీవితాన్ని మాలచుకోవాలని సూచించారు. పద్మశాలి ఉద్యోగుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలి బిడ్డలు అనేక రంగాలలో రానిస్తున్నారని, ప్రభుత్వరంగంలో మనవాళ్ళు చాలా మంది పనిచేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని, అన్నారు. పద్మశాలి జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ మాట్లాడుతూ, పోపా ప్రతిభ అవార్డ్స్ సామాజిక చైతన్యాన్ని, సంఘటితం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాము శ్రీనివాస్, గోషికొండ సుధాకర్, బైరి శ్యాంసుందర్, మాటేటి అశోక్, సంతోష్,ధర్మపురి రాజగోవింద్, డిడ్డి అనిల్, బత్తుల సత్యం,వంగరి వేణు గుండేటి సతీష్, కందకట్ల రాకేష్, వట్నాల సత్యనారాయణ, గుండు రవి, అతిథులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, వైద్యం రాజగోపాల్, డాక్టర్ కూరపాటి రాధిక, డాక్టర్ అంబటి అజయ్, మోతె రాజకుమార్, శ్రీరాముల శ్రీనివాస్, డాక్టర్ చింతకింది శ్రీనివాస్, విటోభ,సుభాష్, రమేష్, రగుల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# రంగశాయిపేటలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేటలోని జనతా పరపతి సంఘంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విజయదశమి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ శెంకేశి శంకర్ రావు, ముఖ్యవక్తగా హిందూ వాహిని అఖిల భారతీయ సహ సంఘటన్ మంత్రి దేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలోని ప్రతి బస్తీ, గ్రామంలో విజయదశమి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వంద సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ దేశం కోసం చేసిన సేవా కార్యక్రమాలు, ఉద్యమాలను కొనియాడారు. ముఖ్యంగా ఈ శతాబ్ది ఉత్సవాలలో ప్రతి గ్రామంలో పంచపరివర్తన అనగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక, సమరసిత, స్వదేశీ పౌరనియమాల పట్ల ప్రజలు



అవగాహన పెంచుకోవాలని, అదే భారత దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో పద సంచలన్ (రూట్ మార్చ్) చేయడం జరిగింది. ఇందులో సుమారు వందమంది గణావేశ స్వయంసేవకులు దేశభక్తి గేయాలు, నినాదాలతో గ్రామం మొత్తం తిరిగి హిందూ సంఘటన్ శక్తిని ప్రదర్శించడం జరిగింది.

# బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**-పాల్గొన్న గంట కళావతి**

**పరకాల, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి):** బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించగా జిల్లాలోని మహిళా నాయకురాలు పాల్గొన్నారు. పరకాల నుండి బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, పరకాల మహిళ నాయకురాలు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.



# సోమవారం రోజునే బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలి

**తెలంగాణ అర్చక సమాఖ్య నుండి గంగు ఉపేంద్ర శర్మ**

**హనుమకొండ, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పండుగగా భావించే బతుకమ్మ సంబరాల నిర్వహణపై తెలంగాణ అర్చక సమాఖ్య తరఫున హనుమకొండలో ఆదివారం మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగకు శాస్త్ర సంబంధం లేదని, ఇది కేవలం ఆచారాలకు సంబంధించిన పండుగ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆచార ప్రకారం పండుగ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ జరుపుకోవాలని, అందుకే ఈ ఏడాది సోమవారం రోజునే రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. అర్చక సమాఖ్య తరఫున గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ శాస్త్రోక్తమైనది కాదని అందరికీ తెలిసిందే. ఇది తెలంగాణ సాంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక పండుగ. కాబట్టి తొమ్మిదవ రోజే సద్దుల బతుకమ్మ జరగాలి. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సోమవారం రోజుకే చేపట్టాలి" అని



విజ్ఞప్తి చేశారు. అలాగే, పండుగ సందర్భంలో భక్తజనాల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండేలా రవాణా సౌకర్యాలు, పబ్లిక్ ప్లేసుల్లో విద్యుత్ దీపకాంతులు, భద్రతా చర్యలు, పుష్కరాణులు మరియు చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సమాఖ్యకు చెందిన పలువురు అర్చకులు పాల్గొన్నారు.

# ఘనంగా శారద స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 25 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాల తరగతి గది జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట లో గల శారద విద్యా నిలయం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 2000-2001 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులంతా ఒకచోట చేరి తమ తరగతి గది జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మినేని భూపాలరావు మరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించారు. పదవ తరగతి పూర్తయి పాతిక సంవత్సరాలు గడిచిన సందర్భంగా తమ పూర్వజ్ఞాపకాలను విద్యార్థులు వ్యక్తపరిచారు.



ఒకరు నొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా సంబరంగా గడిపారు. మున్ముందు బాల్య మిత్రులకు ఆపదలో చేదోడు వాదోడుగా ఉంటామని ఈ సందర్భంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన పంచాయితీ కార్యదర్శి

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్



గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న పస్తం శివకృష్ణ పట్టుదలతో చదివి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2, గ్రూప్ 3, అర్హత సాధించారు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 సాధించిన అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయించింది దానిలో భాగంగా శివకృష్ణకు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందారు. వరంగల్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన శివకృష్ణ నిన్నటిదాకా తమ దగ్గర విధులు నిర్వహించి తమలో ఒకరిగా కలిసిపోయి పంచాయతీ కార్యదర్శి గా అందరి మన్ననలు పొంది నేడు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించడంతో తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ఆయన తల్లిదండ్రులు పస్తం ఎల్లయ్య భాగ్యలక్ష్మి లు హర్షం వ్యక్తం చేశారు.

# అమ్మవారి సేవలో ఏవివి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వరంగల్ చారిత్రాత్మకమైన భద్రకాళి అమ్మవారి దేవాలయం యందు ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ ఈవో రామల సునీత ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవలందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యంగా క్యూ లైన్ లో భక్తులకు నీరు మరియు చిన్న పిల్లలకు, వృద్ధులకు అమ్మవారి దర్శనంలో ఇబ్బంది కలగకుండా వాలంటీర్లు సేవ చేశారు. వీరి సేవలను దేవస్థానం ఈవో సునిత, ధర్మకర్త రాములు అభినందించారు. ఈ సందర్భంగా కోడిమల శ్రీనివాసరావు మాట్లాడుతూ అమ్మవారికి సేవ చేసే అదృష్టం మా కళాశాల ఎన్ఎస్ఎస్ వాళ్ళకు లభించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఈ అవకాశాన్ని కలిగించిన ధర్మకర్త రాములు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాత్విక్, సాకేత్ ,చిరంజీవి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా గోవర్ధన్

**- ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్- ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల డీలర్లు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** వరంగల్ మండల పరిధి



రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గజ్జి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా కుసుమ రాజేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం వరంగల్ నగరంలోని కొత్తవాడలో గల విన్నర్ వీల్ క్లబ్లో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 85 మంది రేషన్ డీలర్ల గాను 67 మంది హాజరైనట్లు సంఘం ఎన్నికల నిర్వహకులు తెలిపారు. పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన గజ్జి గోవర్ధన్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అందరం సమిష్టిగా ఉండి రేషన్ డీలర్ల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు అందరూ ఐకమత్యంతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్ష కార్యదర్శులను డీలర్లు అందరూ సన్మానించు శుభాకాంక్షలు తెలిపారు .ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి చెట్టిపల్లి దామోదర్, ఖిలా వరంగల్ మండలం అధ్యక్షులు, కార్యదర్శి మందా భారతీ రామచందర్, మంద వాణి మహేందర్, మరియు గుడిబోయిన గోపాలరావు, మాడిశెట్టి కొమురయ్య , బండి లక్ష్మణ్ , బసవరాజు సాంబయ్య, లెక్కర్స్ రాజకుమార్, షబ్బీర్, భద్రయ్య, బసవరాజు రమేషు, ఏకదర్శిని,మంద శీను, లయన్స్ అప్ప రాజు, చంద్రమోహన్, సత్యనారాయణ, పుల్ల కుమార్, సాగర్, ధర్మారావు, లలిత్, ఆనంద్ రావు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి గోవర్ధన్**




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**
ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ ఓ ఫౌండర్ అండ్ చైర్మన్ మొహమ్మద్ మోహినుద్దిన్ ఆదేశాల మేరకు ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి.గోవర్ధన్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం ఉద్దేశించి నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్స్ ఎంపర్మెంట్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వి గోవర్ధన్ మాట్లాడుతూ పట్టణాల్లోనే కాకుండా గ్రామాల్లో కూడా మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని హ్యూమన్ రైట్స్ కార్యకర్తల సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం సందీప్ రాష్ట్ర కార్యదర్శి కె.సంపత్,సంతోష్ కుమార్, బేర రాజేందర్ మేఘరాజ్, వేణు, రవివర్మ, సుబ్రహ్మణ్యం, తిరుపతి, పరమేష్, రవి తదితరులు హాజరయ్యారు.

## ములుగులో సెంట్రల్ లైటింగ్ తో సిసి రోడ్డు ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):**
కొత్తపల్లి గోరి మండల కేంద్రంలోని నవదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు గండ్ర గౌతం రెడ్డి శ్రీ చండేశ్వరి దేవిగా దర్శనం ఇచ్చిన నవ దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ



అర్చకులు గౌతం రెడ్డి కి శాలువా కప్పి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోశాలతో విరాజిల్లాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ భక్త కమిటీ గౌరవ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, అద్యక్షుడు కరట్లపల్లి రాజేందర్, భట్టు శ్రీనివాస్, నిమ్మల రాజు,కట్ల ప్రకాష్, గోనె రామ్ రెడ్డి,సుకిన సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న గండ్ర గౌతంరెడ్డి.

**ఉమ్మడిరేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్28:**
కొత్తపల్లి గోరి మండల కేంద్రంలోని నవదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు గండ్ర గౌతం రెడ్డి శ్రీ చండేశ్వరి దేవిగా దర్శనం ఇచ్చిన నవ దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు గౌతం రెడ్డి కి శాలువా కప్పి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోశాలతో విరాజిల్లాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ భక్త కమిటీ గౌరవ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, అద్యక్షుడు కరట్లపల్లి రాజేందర్, భట్టు శ్రీనివాస్, నిమ్మల రాజు,కట్ల ప్రకాష్, గోనె రామ్ రెడ్డి,సుకిన సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ అంబేద్కర్ ను ఏనాడు కించపరచలేదు

**ఎమ్మార్పీఎస్ నాయకుల విమర్శలను తీవ్రంగా ఖండించిన మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి**

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**
తప్పుడుగా మంత్రినీ అబస్ పాల్ చేయడానికి అంబేద్కర్ విగ్రహాన్ని అవమానం పరిచినట్లు ఎమ్మార్పీఎస్ నాయకుల విమర్శ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ వారికి సూచన నేడు ఎల్కతుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ దాత మన పొన్నం ప్రభాకర్ అన్న గతంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణ అసాంఘిక మందు మద్యం సీసాలతో చూడడానికే చెప్పడానికి వీలు లేని విధంగా ఉండేది.నేడు అంబేద్కర్ విగ్రహం దేవాలయం లా చీకటిలో వెలుగుల క్రాంతి రేఖ అంబేద్కర్ కూడలి సుందరంగా చూడముచ్చటగా రాష్ట్రములో మరెక్కడా లేని విధంగా మన ఎల్కతుర్తి మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం విజ్ఞాన కేంద్రానికి నిలయముగా కూడలి పరిసరాలు పరిశుభ్రతతో ఎవరూ చేయలేని పనిని మన మంత్రి అభివృద్ధి పనులు చేసినందుకు చూసి తట్టుకోలేని కొన్ని శక్తులు వారి అనుచరులుగా విచక్షణా జ్ఞానం లేకుండా స్థాయి హెూదా లేకుండా తప్పుడు పద్ధతుల




విమర్శలను బే షరతుగా వెనక్కి తీసుకోవాలని కోరుకుంటూ మినిస్టర్ గారికి బహిరంగ క్షమాపణ తెలియపరచాలని తెలుపుతున్నాం ఇలాంటి తప్పుడు విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సీనియర్ నాయకులు పాక రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి పనులు

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు**





**హన్మకొండ 28 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**
ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నాం.అత్యవసరమైన ప్రతి పనిని పూర్తి చేస్తున్నాం.ప్రతి కాలనీ/ బస్తీ ల అభివృద్ధే మా ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయం.విలీన గ్రామాల అభివృద్ధే ద్వేయంగా ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులుకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేస్తాం.మీ సమస్యలు విని పరిష్కరించడమే నా బాధ్యత అని మీ అందరి ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తా.నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలందరూ అభివృద్ధికి భాగస్వాములై అధికారులకు, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భారీ బైక్ ర్యాలీ గా 55, 56వ డివిజన్ల లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు .వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55, 56వ డివిజన్ పరిధిలోని భీమారం, గోపాల్పూర్ లోని పలు కాలనీలలో అంతర్గత రోడ్ల, కాలువల నిర్మాణం కోసం సుమారు 3.70 లక్షల కోట్ల రూపాయల నిధులతో కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే నాగరాజు స్వాగతం పలికి బైక్ ర్యాలీగా ప్రతి కాలనీ/ బస్తీ కి తిరగడం జరిగింది అని ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం. ప్రజలకు మౌలిక సదుపాయాలు, శుభ్రత, మంచినీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు వంటి అంశాల్లో ఎటువంటి లోటుపాటులుండకుండా చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని డివిజన్లలో అభివృద్ధి పూర్తయ్యేలా కార్యచరణ రూపొందించాం" అని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.గడిచిన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అత్యవసర ప్రాంతాలకు గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు,నివారణ చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు. ఏ బి సి లుగా పనులను గుర్తించి ఒక్కటిగా చేస్తున్నామని తెలిపారు.వర్షాలలో సైతం నగరంలో ఒకటి రెండు ప్రాంతాలలో తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రతి కార్యక్రమంలో ప్రజల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు.నాడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ పనులను పూర్తి చేశామని తెలిపారు.శంకుస్థాపన చేసిన అనతికాలంలో పనులు పూర్తి అయ్యేలా చేస్తున్నామని అన్నారు.గతంలో వర్షాకాలం వస్తే వరదలో హన్మకొండ అనే శీర్షికలు ఉండేవి అని ప్రజా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయక్వత్వంలో ఒకటి రెండు మినహా వరద ప్రభావిత ప్రాంతాలు లేకుండా చేసుకున్నామని చెప్పారు.రానున్న రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శవంతంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ప్రజల సహకారం ఉండాలని వెల్లడించారు.విలీన గ్రామాల అభివృద్ధే ద్వేయంగా ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులుకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేస్తాం. మీ సమస్యలు విని పరిష్కరించడమే నా బాధ్యత. మీ అందరి ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తా. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత - వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, డివిజన్ల నాయకులు, కార్యకర్తలు , యూత్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్28:**భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రజలందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సద్దుల బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆదివారం గణపురం మండలకేంద్రంలో మీడియా తో మాట్లాడుతూ గ్రామాలల్లో నిండిన చెరువులు, పచ్చని పంట పొలాల పక్కన ప్రకృతితో మమేకమై, తొమ్మిది రోజుల పాటు సాగిన ఆడబిడ్డల ఆటాపాటలతో పల్లెలు, పట్టణాలు ప్రత్యేక సాంస్కృతిక వాతావారణాన్ని సంతరించుకున్నాయన్నారు. ఈ సందర్భంగా విజయాలను అందించే విజయదశమిని స్వాగతిస్తూ, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లేలా, ప్రజలంతా సుఖశాంతులతో జీవించి, దినదినాభివృద్ధి పొందేలా దీవించాలని అమ్మవారిని ఎమ్మెల్యే ప్రార్థించారు.

## యుద్ధ ప్రతిపదికన బతుకమ్మ స్థలము పనులు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్28:**

గణపురం మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు పడుతున్న యుద్ధ ప్రాతిపదికన శనివారం రాత్రి నుంచి ఇప్పటివరకు సైతం రాత్రి పగలు కొనసాగుతున్న బతుకమ్మ వేడుకల పనులని ఎమ్మెల్యే సత్తన్న ప్రత్యేక చొరవతో జరుగుచున్నవి ఇట్టి కార్యక్రమాల్లో ఈ కీలక పనుల్లో పోలీస్ అధికారులు లోకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని తెలంగాణ ప్రత్యేక పండుగలో భాగంగా ఆడపడుచులు పాల్గొని ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలని ఈ పనులను చూసిన ఆడపడుచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మత్తడి పోయడానికి సిద్ధంగా గణపసముద్రం



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్28:**గణపురం మండల కేంద్రంలోని కాకతీయ చారిత్రక కట్టడం గణపసముద్రం సరస్సు నీటి మట్టం ఆదివారం 29 అడుగులకు చేరుకుంది. గత 4 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పై గ్రామాల నుండి వరద నీరు వస్తుంది సరస్సు ఎత్తు 30 అడుగులు ఉండగా ఒక్క అడుగు నీరు చేరితే గణపసముద్రం మత్తడి పడే అవకాశం వున్నది. గణపసముద్రం సరస్సు క్రింది పొలాల రైతులు సరస్సు నిండినందుకు హర్షం చేస్తున్నారు.

## కోటగుళ్లలో వైద్య కళాశాలల ప్రొఫెసర్ల బృందం పూజలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్28:**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం గాంధీ, కాకతీయ మెడికల్ కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ మాలతి, డాక్టర్ అనురాధలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# తరిగొప్పులలో ఊహించిన రిజర్వేషన్లు రాక నేతల్లో గందరగోళం

**- స్థానిక ఎన్నికల దిశగా రాజకీయ కసరత్తులు-రిజర్వేషన్లతో ఆశలు, నిరాశలు**

**- పండుగ హెూరుతో ఎన్నికల రంగం మరింత వేడి-అధికార ప్రతిపక్షాల గెలుపు వ్యూహాలు సిద్ధం**

**- ప్రజల తీర్పు ఎవరికి అనుకూలం**




**తరిగొప్పుల సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు చేయడంతో మండల రాజకీయ వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకున్న కొంతమంది ఆశావహులకు రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో నిరాశ కలిగింది. అదే సమయంలో రిజర్వేషన్ లబ్ధి పొందిన వారు మాత్రం బరిలో నిలవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దసరా పండుగ ప్రజల్లో ఉత్సాహం నింపుతుండగా, ఈ సీజన్ తమకు అనుకూలంగా మారుతుందని కొందరు భావిస్తున్నారు. మండలంలో జడ్పీటీసీ మరియు ఎంపీపీ .ఎస్టీ మండల ఎంపీటీసీ రిజర్వేషన్లు అంకుశపూర్ ఎంపీటీసీ ఎస్టీ సోలిపురం 1 బీసీ జనరల్ తరిగొప్పుల 1 ఎస్సి రిజర్వేషన్ తరిగొప్పుల 2 బీసీ జనరల్ అబ్దాలనాగారం అల్ జనరల్ బొంతగట్టునాగారం బీసీ మహిళా రావడం స్థానిక నాయకులకు అనుకున్నది రిజర్వేషన్ రాకాఫోవడం తో గంధరగోళం నెల కొన్నది. దీంతో ప్రజలు ఎవరెవరు పోటీలో నిలబడతారో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏలాగైనా గెలవాలని కసరత్తులు చేస్తుంటే, ప్రతిపక్షంలోకి వెళ్లిన బీఆర్ఎస్ మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎన్నికలతో స్థానికంగా ఎవరికి పట్టం కడతారో ఆసక్తి రేపుతోంది.

# రేబీస్ రహిత ప్రపంచం మనందరి బాధ్యత

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు తంగళ్ళపల్లి కుమారస్వామి.**



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 28:**

ప్రతి ఒక్కరూ గ్రామాలలో పట్టణాలలో రెబిస్ రహిత నిర్మూలనలకు కృషి తో తమ బాధ్యతగా పాటుపడి రెబిస్ వ్యాధి రహిత ప్రపంచంగా నెలకొంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుతంగళ్ళపల్లికుమారస్వామి పేర్కొన్నారు. సెప్టెంబర్ 28న ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని గుర్తు చేసుకుంటు కుమారస్వామి ఒక వ్యాసంలో ప్రజలకు సూచించారు. సెప్టెంబర్ 28 రెబిస్ దినోత్సవం గా గుర్తు చేసుకుంటూ.. కుక్క కాటు వ్యాధిగా పిలిచే రేబీస్ వాస్తవానికి ఒక ప్రాణాంతక వైరస్. లక్షణాలు కనిపించిన తర్వాత చికిత్స దాదాపు అసాధ్యం. అయినా, ఈ వ్యాధిని 100 శాతం నివారించవచ్చు. ఇది మన సమాజం మొత్తం కలసి తీసుకోవాల్సిన ఒక సామూహిక సవాలు. రేబీస్ ప్రధానంగా కుక్కలు, పిల్లులు, కోతులు వంటి జంతువుల లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన లోపం, వీధి కుక్కల పెరుగుదల, సమయానికి టీకాలు వేయించకపోవడం వల్ల ప్రమాదం ఎక్కువవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ పరిస్థితిని మార్చగల మార్గం మన చేతుల్లోనే ఉంది. పెంపుడు జంతువులకు ప్రతి సంవత్సరం రేబీస్ టీకా తప్పనిసరిగా వేయించాలి. కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని సబ్బుతో 15 నిమిషాలు కడిగి, సమీప ఆరోగ్య కేంద్రంలో రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. ఈ ప్రాథమిక జాగ్రత్తలు అనేక ప్రాణాలను రక్షిస్తాయి. ప్రభుత్వం మరియు స్థానిక సంస్థలు ఉచిత టీకా శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలి. పౌరసమాజం, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా అవగాహన కల్పించడంలో కీలకపాత్ర పోషించాలి. రేబీస్ రహిత తెలంగాణ, రేబీస్ రహిత భారత్ఇది సాధ్యమే. కానీ ప్రతీ పౌరుడు తన బాధ్యతను గుర్తించి, జాగ్రత్తలు తీసుకుంటేనే అది సాకారం అవుతుంది. రేబీస్ వ్యాధి మరణదాయకం అయినా, నివారణ సాధ్యం. అవగాహనే ఆయుధంలా మన వంతు బాధ్యతగా ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని అవార్డు గ్రహీత కుమారస్వామి పిలుపునిచ్చారు.

# నేటి సద్దుల బతుకమ్మ ఆట స్థలాలను సిద్ధం చేస్తున్నారు



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 28:**

నేటి సద్దుల బతుకమ్మ ఆటలో మహిళాల ఆటపాటలకు కోసం ఉమ్మడి రేగొండ గోరికొత్తపల్లి మండలంలో స్థలాల ముస్తాబుకు పంచాయతీ కార్యదర్శి లు,మాజీ ప్రజా ప్రతినిధులు ఇతరత్రా పార్టీల నాయకులు ముందుకొచ్చి ఆట స్థలాలను ముస్తాబు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల అత్యంత ప్రీతివంతమైన సద్దుల ఆటల కోసం గ్రామాలలో మహిళలు బతుకమ్మ ఆడే స్థలాలను చదును చేస్తూ ముస్తాబు చేస్తున్నారు. నూతన గోరి కొత్తపల్లి మండలంలో ఆదివారం గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి బాల వేణి రాంబాబు ట్రాక్టర్లతో స్థలాలను గుర్తించి పిచ్చి మొక్కలను తొలగిస్తూ గుంతలుగా ఉన్న వాటిని ముస్తాబు చేస్తున్నారు. నూతన గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు పక్కన కుంట ఆవరణలో స్థానిక పంచాయతీ కార్యదర్శి బాలవేణి రాంబాబు కారోబార్ కట్ల నాగరాజు గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు గోరికొత్తపల్లి మండల నాయకులు మాజీ సర్పంచ్ సూధనబోయిన ఓం ప్రకాష్, దగ్గరుండి స్థలాలను చదును చేస్తున్నారు. అత్యంత ప్రీతివంతమైన బతుకమ్మ ఆటలను ఆడుకుంటున్న మహిళలు ఆదివారం చివరి రోజున సద్దుల బతుకమ్మ పండుగకు ఇతర ప్రాంతాల్లో ఉన్న మహిళలు సైతం అత్తారింటి నుంచి తల్లి ఇంటి వద్దకు పిల్లాపాపలతో తరలివచ్చి సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొంటున్న నేపథ్యంలో ఆయా గ్రామాల కార్యదర్శులు గ్రామపంచాయతీ కారోబార్ కట్ల నాగరాజు కాంగ్రెస్ గోరి కొత్తపల్లి మండల గ్రామ కమిటీ అధ్యక్షుడు పుట్ట రవి యూత్ నాయకుడు జూపాక అశోక్ ఎమ్మార్పీఎస్ నాయకులు పసుల రాకేష్ గ్రామపంచాయతీ సిబ్బంది బొమ్మకంటి దుర్గయ్య దువ్వ అశోక్ దగ్గరుండి ట్రాక్టర్లచే స్థలాలను ముస్తాబు చేస్తున్నారు. స్థలాల ముస్తాబుతోపాటు గ్రామాలలో విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేస్తూ ఆదివారం రోజున బతుకమ్మ ఆడే ప్రాంతాలలో కరెంటు వైర్ ద్వారా విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్న సంఘటనలు గ్రామాలలో చురుకుగా,రేగొండ మండల కేంద్రంలో కార్యదర్శి సిబ్బందితోపాటు,బతుకమ్మ ఆటల కోసం వచ్చే మహిళల్లో ఉత్తేజాన్ని నింపేందుకు రేగొండ మండల టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలపాక బిక్షపతి సద్దుల బతుకమ్మలను ఆడే రేగొండ మండల కేంద్రంతో పాటు,రావులపల్లె గ్రామాలలో స్వచ్ఛందంగా డీజెలు, లైటింగ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. అలాగే ఉమ్మడి మండలంలో పలు గ్రామాల్లో పార్టీ నాయకులతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు సద్దుల బతుకమ్మ ఆడే స్థలాల వద్ద దగ్గరుండి ముస్తాబు చేస్తున్నారు.

# యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయి

**- విద్యారంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ**

**- సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**- పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని,విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం జిల్లా ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న సాయిబాబా టెంపుల్ రోడ్ వద్ద సమ్మక్కసారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వ విద్యాలయం కోసం 24 కోట్ల నిధులతో 8.4 కిలోమీటర్ల సమ్మేళనం గోడ నిర్మాణ పనులను మంత్రి సీతక్క, మహబూబాబాద్,ఆదిలాబాద్ ఎంపీలు పోరిక బలరాం నాయక్,జి నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వైఎల్. శ్రీనివాస్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సమ్మక్క – సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవ లభిస్తుందని,గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఇది బలమైన వేదిక అవుతుందన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ గిరిజన సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులను సమకూర్చుతామని పేర్కొన్నారు.యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలందుతాయని, విద్యారంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని తెలిపారు.విద్యార్థుల కోసం ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు,హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానికవిద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.యూనివర్సిటీ ఏర్పాటు వల్ల విద్యారంగం,జిల్లాభివృద్ధికి సహకారం ఏర్పడుతుందని విద్యార్థులు,యువత, స్థానికులందరూ ఈ యూనివర్సిటీ ద్వారా అద్భుత ఫలితాలను రాణిస్తారని అన్నారు.ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమం, విద్యా అవకాశాలను ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని,యూనివర్సిటీ ఏర్పాటు ములుగు జిల్లాకు గౌరవాన్ని కలిగించడమే కాక,విద్యారంగంలో కొత్త మైలురాయిని సృష్టిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ..కొత్తగా ఏర్పడిన సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీలో 80 శాతం స్థానిక విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించడం జరుగుతుందని యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడానికి ముఖ్యమైన వేదికగా మారుతుందని తెలిపారు.స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాల కు వెళ్లాల్సిన అవసరం లేదని గిరిజన యూనివర్సిటీ ద్వారా అన్ని అవకాశాలు అందుబాటులో వస్తాయని అన్నారు.అన్ని హంగులతో ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు,హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటుచేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా, యువత సుస్థిరమైన భవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని సమాజానికి,జిల్లా అభివృద్ధికి, గిరిజన సంక్షేమానికి అభివృద్ధిలో మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు.అనంతరం ఆదిలాబాద్ ఎంపీ నాగేష్ మాట్లాడుతూ 24 కోట్ల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని,కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోని గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వారి సంస్కృతిసాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసేలా, ఆర్థిక అభివృద్ధిలో కూడా యూనివర్సిటీ ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు.త్వరలోనే క్యాంపస్ నిర్మాణం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో యూనివర్సిటీ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి సెంట్రల్ గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసినందుకు దేశ ప్రధాని, స్థానిక కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.యూనివర్సిటీ వేగవంతంగా ఏర్పాటు చేసే విషయంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ తో కలిసి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ లో రాబోయే ఐదు సంవత్సరాలలో 3వేల నుంచి 5వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించ నున్నారని అన్నారు.టాస్క్ సెంటర్ ద్వారా కూడా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంచే విధంగా చూస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ గిరిజన యూనివర్సిటీలో ప్రస్తుతానికి 42 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, కేంద్ర ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ఇతర రాష్ట్రాల గిరిజన విద్యార్థులు కూడా ఇక్కడ యూనివర్సిటీలో ప్రవేశాలు పొందడం జరిగిందని తెలిపారు.శ్రీ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ కి కేర్ టేకర్ గా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు అదనపు బాధ్యతలు అందించడం జరిగిందని తద్వారా యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,మాజీ ఎంపీ సీతారాం నాయక్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం




**పర్వతగిరి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కొంకపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ పరిధి స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి, మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించడం జరిగింది. గ్రామ సమన్వయ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అలాగే రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా పండుగ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు కలిసి జరగబోయే ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ కరిమిళ్ళ మోహరావు, మాజీ సర్పంచ్ వర్కాల రమేష్,కరిమిళ్ళ హరిప్రసాద్,మాజీ సర్పంచ్ గోపగని రాజు, రాయబారపు రవి, మాజీ రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ దండు అశోక్, శివరాత్రి కుమారస్వామి, ఎండి మైనుద్దీన్, డాక్టర్ రాజశేఖర్, గొల్లపల్లి మధు, వర్కల రమేష్,రాసురి రఘుపతి, వెలిశాల రాజకుమార్, కోతుల మధు, మేకల రవి, పల్ల కుమార్ స్వామి, గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జులుగా రాసూరి రఘుపతి,మాదాసి మధు,ముఖ్య కార్యకర్తలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంలో ఉందేదెవరు? గెలిచేదేవరు

**-గెలుపు కొరకు అధికార ప్రతిపక్ష పార్టీల ప్రయత్నాలు**

**- దసరా పండుగ "స్థానికంగా" కలిసొచ్చేనా**

**- ప్రజల మద్దతు ఎవరికి**

**మహాముత్తారం,సెప్టెంబర్ 28.** ప్రజాజ్యోతి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్ ఖరారు చేసింది.దీంతో మండలంలో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలకు పోటీ చేద్దామన్న కొంతమంది తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రిజర్వేషన్లు వారికి అనుకూలంగా రాలేకపోవడం దీనికి గల కారణం అని చెప్పవచ్చు.ఇన్ని రోజుల నుండి పోటీ చేద్దామని ఎదురుచూసిన ఆశావహులకు నిరాశ మిగిలింది.కొందరైతే రిజర్వేషన్లు తమకు అనుకూలంగా రావడంతో పోటీలో నిలబడేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.మరి కొందరు పోటీలో ఉన్నానని ముందుగానే సంకేతాలు పంపుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజలను మమేకం చేసుకోవడానికి ఈదసరా పండుగ తమకు అనుకూలంగా వచ్చిందని మరికొందరు తమ మనసులోని మాటను సన్నిహితులతో పంచుకుంటున్నట్లు సమాచారం.మండలంలో ఎక్కువగా ఎస్టి రిజర్వేషన్లు రావడంతో ఎస్టికి చెందిన పలు రాజకీయ పార్టీ నాయకులు ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.రిజర్వేషన్ ఖరారు కావడం దసరా పండుగ రావడంతో పోటీ చేయాలనుకున్న వారివైపు ప్రజలు గంపడంత ఆశతో ఎదురుచూస్తున్నారు.ఇన్ని సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలాగైనా గెలవాలని కసితో ఉన్నట్లు వినికిడి.ఇన్ని సంవత్సరాల తరువాత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎవరెవరు సింహాసనాసీనులు అవుతారో ఎదురుచూడాలి.తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా జరుగుతున్న మొట్టమొదటి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలలో ఎండగట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి తీరాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు యోచిస్తున్నట్లు తెలుస్తోంది.



## ఆధిపత్య కుల రాజకీయ పార్టీలను నమ్మవద్దు

**ఎప్పటికైనా అధోగతి పాలు**

**బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్**



**టేకుమట్ల సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీల కోసం ఆర్టికల్ 340 పొందుపరిస్తే స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన బీసీల కోసం రాజ్యాంగబద్ధంగా మొదటి కమిషన్ 1953 లో కాకా కలేల్కర్ కమిషన్ రెండో కమిషన్ 1979లో బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమిషన్ రెండు కమిషన్లు 56% బీసీలు ఉన్నారని విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో ఎస్సీల కంటే వెనుకబడి ఉన్నారని రిపోర్ట్ ఇచ్చిన చట్టబద్ధంగా రావలసిన హక్కులను అడ్డుకుంటున్న ఆధిపత్య కుల రాజకీయ పార్టీలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోసం ఆధిపత్య కులాలు ఏ ఒక్కరోజు జెండా పట్టి ధర్నా చేసింది లేదు అని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ ఏ ఒక్క కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన దాఖలాలు లేవు పాలక వర్గాలపార్టీలదుర్మార్గాన్ని ప్రశ్నించకుంటే బీసీలు రాజ్యాంగ పరంగా రావలసిన హక్కులు కాలరాయ పడతాయనిగమనించాలి.మొన్నటికి మొన్న గ్రూప్(1) 500 ఉద్యోగాల కాను దాదాపు 175 ఈడబ్ల్యూఎస్ పేరుతో కొల్లగొడితే అడిగేనాథుడే లేడని గుర్తు చేస్తున్నాం కాబట్టి బీసీలందరూ బహుజన వాదాన్ని ఎత్తుకోవాలని పొన్నం బిక్షపతిగౌడ్ కోరుతున్నారు.

## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

**కాటారం డిఎస్పి సూర్యనారాయణ**

**కొయ్యూరు లో కార్డెన్ సర్చ్**



**మల్హర్, సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:** మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఆదివారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో ఎస్సై కొయ్యూరు నరేష్, రాజన్, ఎస్సై కాటారం శ్రీనివాస్, ఎస్సై మానస, ఎస్సై మహేష్, 10 సివిల్ కానిస్టేబుల్ మరియు 20 టీజీఎస్పి కానిస్టేబుల్స్ అందరూ కలిసి కొయ్యూరు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ గార్డెన్ మరియు సెర్చ్ లో భాగంగా మొత్తం 7 నంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు 25 డాక్యుమెంట్స్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు గుడుంబా, గంజాయి వంటి చెడు వ్యసనాలపై మరియు సైబర్ క్రైమ్ బండి ఆధునిక నేరాలపై, మోటార్ వెహికల్ కి సంబంధించిన నియమాలపై, సీసీ కెమెరాలు పై, %ఎఱుశ్రీ% 100 పై గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వ్యక్తులపై పోలీసు వారు కఠినంగా వ్యవహరించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది. ప్రజలందరూ దసరా పండుగని ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి గొడవలు జరగకుండా నిర్వహించుకుకోవాలని సూచించడం జరిగింది.

# సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి : పర్వతగిరి సీఐ రాజగోపాల్

**పర్వతగిరి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఈస్ట్ జోన్ డిసిపి ఆదేశానుసారం మామునూరు ఏసిపి ఆధ్వర్యంలో పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్ పర్వతగిరి పోలీస్ సిబ్బందితో ఆదివారం రోజు పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలను బైక్ ర్యాలీ చేస్తూ సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ ఆట స్థలాలు, దసరా పండగ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ గ్రామాలలోని గ్రామస్తులతో మాట్లాడి పండగ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. సంబంధిత పోస్టర్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ పర్వతగిరి మండల



ప్రజలందరూ శాంతియుతంగా బతుకమ్మ, దసరా ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో దసరా ఉత్సవాలు జరగాలి : ఏసీపీ రవీందర్‌రెడ్డి

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి ):** దసరా ఉత్సవాలను సాంప్రదాయపూర్వకంగా, శాంతి భద్రతలతో ప్రశాంత వాతావరణంలో జరపాలని నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి సూచించారు. నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో ఆదివారం నిర్వహించినపీస్‌కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.గత సంవత్సరం దసరా వేడుకల సమయంలో చోటుచేసుకున్న వివాదాల నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఏసీపీ వివరించారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో, ఆచార వ్యవహారాలు గౌరవిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా దుగ్గొండి సీఐ సాయి రమణ మాట్లాడుతూ, పండుగలు ఐక్యతకు ప్రతీకలు. అందరూ ఒకరినొకరు గౌరవించుకోవాలి. చిన్న చిన్న విభేదాలు పెద్ద గొడవలకు దారితీయకుండా జాగ్రత్తపడాలి అని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు చిట్యాల తిరుపతిరెడ్డి.గుమ్మడి వేణు, బత్తిని మహేష్, పూల్ సింగ్, తదితరులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ పోలీస్ విభాగానికి పూర్తి సహకారం అందిస్తామని



హామీ ఇచ్చారు.పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్న ఈ సమావేశంలో దసరా పండుగను శాంతి, సమన్వయ వాతావరణంలో నిర్వహించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నామని పండుగ వేళ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీ. గోవర్ధన్ తెలిపారు.

# మహిళలకు సి ఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్. - బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహిళలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహ యావత్తు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బి ఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్లో బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడానికి నిరసిస్తూధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తూబతుకమ్మ పాటలను ఆడి పాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు పంపిణీ చేసిన చీరలను బిఆర్ఎస్ పార్టీ మహిళలు ధరించి వచ్చి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్నీ అదేవిధంగా మహిళలను , రైతులను ప్రతి ఒక్కరిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని.. తెలంగాణ ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను నైవంచనకు గురిచేసిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా.. కాంగ్రెస్ పార్టీ



నాయకులందరూ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. కెసిఆర్ హయాంలోతెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతోఉన్నారని. ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలందరికీ చీరలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న రోజుల్లోకాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గంది మహేష్ - మాధవి, ఎడ్ల సరిత- అశోక్, గుగ్గిల్ల జయశ్రీ- శ్రీనివాస్, నక్క పద్మ - కృష్ణ, నందెల్లి రమాదేవి, మర్రి భావన- సతీష్, తాటి ప్రభావతి, వాల రమణారావు, పాల్గొన్నారు.